A Somupadma Presentation

About Artist Vaddadi Papayya and his rare interviews

Edit by Somupadma

♦ అవునవునోండి. అలాగా మీరు ఇంత ఎక్కువమందికి తెలియాలని.

యిందులు తెలియాలని అని అనుకుంటున్నాను. తరిని యేమిటి ప్రయోజనం? ప్రతుకుతెరువు అన్నారు కదుల్లం. చిత్రలేఖనం ప్రతుకుతెరువుగా పనియోగిస్తూంది. ఆ ప్రతుకుతెరువు కోసమే అయినా చిత్రలేఖనంలో మంచిఅన్నదేరూపిస్తున్నామని నాకు కొద్దిగా నమ్మకముంది. అంతకంటే నాకు పెద్ద ఆశయాలేమీలేవు.

♦ మీ చిన్నప్పటి సంగతులు అల్లరీ అనుకోవాలా?

చిన్నప్పుడుచిన్నతనమే.అల్లరిలేకుండా, స్నేహం లేకుండా, అడుకోవడం లేకుండా యిట్టాగుండుంటే? అయితే చిన్నతనంలో ఆ రోజుల్లో నాకు అలా పెరిగిన మంచి రచిపర్మ చిత్రంచేస్తుంది. నాకున కాలేజు చదువుగా రాదుకుని పొక్కక్క రచిపర్మచిత్రం రాదుకోవడంఅలవాటు.యిప్పుడేది పత్తమైన బొమ్మలుకావాలంటే యొక్కరోజుకు ఆంటా కాలిండగు తప్పుతే? కళాదిచుచిని అలవర్చుకోవడం యిప్పుడెక్కువాలిదు.

♦ ప్రతి పాఠశాలలో డ్రాయింగ్ టీచర్, డ్రాప్ట్ టీచర్,...

యిప్పుడు పాఠశాలల్లో డ్రాయింగ్అనేది పిల్లలకి అలవిడుపు. చక్కగా, పాయిగా, స్వేచ్ఛగా అడుకోవడానికి, కాలు ఎగ్గొట్టడానికి పోవడానికి ఉపయోగిస్తూంది. అంతకు తప్పింది యీ పాఠశాలలవల్ల ప్రయోజనం ఉండటంలేదు యీ చిత్రలేఖనానికి.

♦ అలువంటప్పుడు చేస్తుకునేవాళ్ళకి ఏమైనా ఉత్తమాంధ్రా తెలుగులో కానాలి కదండి?

చేస్తుకోవాలి అన్నటువంటి కాంక్షలంగా రచ్చవాడు యిలాగైనా చేస్తుకుంటాడు. అంతేకాని ప్రత్యేకంగా యిప్పుడూ యెలువంటి పనులూ చెప్పక్కర్లేదు.

♦ చాలామంచిపిల్లల్లో చేస్తుకోవాలని ఉంటుంది. పెద్దవాళ్ళు ప్రోత్సహించరు.చదువుకోవడువుకోమంటారు. వాళ్ళని ప్రోత్సహించాలికదండి?

ప్రస్తుతకు చేస్తుకలాగే కళాకారుడికి కళ అలాగా. పెట్టుకోవడే కళ అంటే అది మాత్రం చెప్పవాడికి అని చెప్పలేదు.

♦ కళాకారుడు అవటానికి పొకటులం కారణం అవుతుందంటారా?

కళ! కులానికి, మతానికి యేమీ సంబంధంలేదు అయితే మతాన్నిబట్టి కళ కూడా పొలం మారుతూ ఉంటాయి మనం ఆధ్యాత్మికమైనతత్వాన్ని కళల్లో చూస్తాం. పాశ్చాత్యులు ప్రకృతికి దగ్గరగా చూస్తారు.

♦ ఏదిమంచిదంటారు?

రెండూ అవసరమే. యీ రెండూ అవసరం కాబట్టి యీ రెండింటికీ కలుపుకోవడానికి అవసరం. అటువంటి చేతుకలయికే మన దాదాపుగా దాదాపుమనదగిన చిత్రకారులు. రవివర్మ యింకోవాడంటే అన్నదే పెయింటింగ్స్ అన్ని మన చిత్రాల్లో చిందారు.

♦ ప్రజలంతా సాధారణంగా ఎందుకింతదాన పత్వం నిండివుంది?

దానవత్వం, మానవత్వం మనుషుల్లోనే ఉన్నాయి. అది నిజమే. యిప్పుడేకాదు యిప్పుడూ కూడా మానవత్వంకంటే దానవత్వమే యెక్కువగా ఉంటుంది. భగవద్గీత తర్కరమంది, కృష్ణుడిదగ్గరనుంచిఅర్జునుడే యెక్కువగా ఉంటుంది. జ్ఞానమన్నది దీపం లాగా చీకట్లో దీపంలాగా ప్రకాశిస్తుంది.

♦ కాస్త కాస్త టేబుల్లో కమ్యూనిజం వచ్చాక అంతా సుఖంగా...

మనకి కమ్యూనిజంకన్నా మనిషిలాగా ఉన్నప్పుడు అలోచించడంలేదనుకోవాలి.

♦ ఈ సమాజం మారుతుందంటారా?

యిప్పటికి మారదు. యీ సమాజానికి ఉపాదులు దేవాలయాలు, చర్చిల్లో ఉన్నాయి. అవి మాత్రమే యిప్పటికి రక్షించగలవని మానవుడూ ఉంటేకుంటే యిచ్చిపెట్టాలికదా.

♦ మరి ఈ సంఘర్షణ అసమానతలు, ఎక్కువ తక్కువలు?

అవి సర్వత్రికంలోనే యిచ్చి పెట్టారు. కాని యిప్పుడు మార్చుకోవాల్సిన అవసరం ఉంది. కాబట్టి సమాజాన్ని మార్చాలని మొత్తంమీద ప్రయత్నిస్తారు పాలించేవారూ. మంచిదే కాకపోతే మార్చాలనుకుంటున్నవాళ్ళు యెందరున్నారో రాజకీయ రాజులందరూ మతాన్ని బాగా ఉపయోగించుకుంటారు. మతం బాగుపడ్డ పాపమే.

యింతవరకూ అయన మాటల్ని రాసేటప్పుడు ఆయనకి గౌరవపరచకోగల్గాను యింకాలాగా నేను మా యిష్టాగోష్ఠి సాగింది. అయనలో గొప్ప లాక్షణికత ఉంటేకు కూడా మాకు కనిపించింది కళ పెరగడానికి పెట్టుకున్నవారు అయినా. మాటల్లో అయన చేతనాశీలరంగంలో జారతలని చెప్పారాయన. అనుమతి కాపెట్టు పాతని యెక్కడైనా దొరుకుతే చెప్పండి అన్నారు.

అయన తన చిత్రాన్ని యెవరికీయివ్వరు. కేవలం పేపరుపెట్టిన కల్పం యాని ఇంగ యిచ్చేస్తూ, వాళ్ళ కాలేదిన చిత్రంగా చేసి యిచ్చేస్తాడా పట్టుకుకండి అంటూ అక్కడే టేబుల్ మీద ఉన్న కాగితంమీదనకలా నా బొమ్మగీసి వాళ్ళయిచ్చారు.అదిచాలా అయన గీసిన చిత్రం నాకు గొప్పగా లభ్యమైంది. అంతేకాదు ఆ చిత్రం ఎక్కడైనా అయన హస్తాలని అడ్డుపెట్టి బొమ్మ కూడా ఉంది.

ఆ బొమ్మచేతిన కాగితం మీద అయన రంగులు పెట్టింపుకోవడిచ్చిపోయాడు. కాని అది శ్రీవిద్యారి పావయ్యగారి బొమ్మ అనడానికి యిద్దరికైనా యిచ్చి గుర్తుంటుందా? అగితేలు, బొమ్మలు యిప్పటికీ యెవరూ గుర్తుపట్టలేదు. వారకరేకం గర్వపడ్డ దగినచిత్రకారుడాయన. అయనచిత్రాలన్నీ మనకు సాంస్కృతికవారసత్వాలు. వారసి పనిలంగాతద్రవేసుకోవలసిందంటే ప్రజలూ ప్రయత్నమే.

(యీ యింటర్వ్యూకి సహకరించిన యిత్తి రామయ్యగారికి సహకరించిన ప్రియమిత్రులు లనపు రామనాయుడుగారి కృతజ్ఞతలు)

—నటరాజ్

Collection, editing & enhancement Digital works by B SomeswaraRao
A Somupadma Presentation

About Artist Vaddadi Papayya and his rare interviews

Edit by Somupadma

అపజయాన్ని కూడా నాట్యంగా చేస్తాం

వడ్డాది పాపయ్యతో ప్రత్యేక ఇంటర్వ్యూ

మహామహులు అర్థశతాబ్దిగా అడ్డాది ఇంకా వెస్తాంటే దేశంలో కోట్లాది ప్రజల్ని ఆలరిస్తున్న రః మహాస్వర కళామూర్తి నిగర్వి, నిస్వార్థి అంటారో మరొకరు లేరు. యుద్ధాన్నంగా ఏ దేవుణ్ణి లేని రః మహాపీఠమునకే మంబలంమో ఇతర ప్రాంతాలో, కళావిష్టదాలో కాకినాడో ఏ కొంపెమైనా దేశ పోవడం వలనే ఇప్పటి వరకూ ఏ ప్రముఖ్య ప్రాంతం సన్మాన, బహుమతి ప్రదానాలూ ఇంతవరకూ జర గలేదంటే ఆశ్చర్యం కాదు.

ఏగ్గు బాధ లేదుగా అనుభవించక తప్పదు. కనీసం దేశం మాటేమైనా రః తెలుగు రాష్ట్రం మాటే మానుకోవాలి. దశాబ్దాలుగా జరు గుతున్న అన్యాయం గురించి ఇతర పెద్దలు కళాకారులు మౌనంగా ఉరుకో వడం చాలా అమానీయమైన పని నిజం. ఏమాత్రం తన గురించి ప్రచారం జరిగిన దని ఇలాంటి వ్యక్తి ఉన్నారా? అంటే తప్పక వున్నారు. అదునే శ్రీ వడ్డాది పాపయ్య శాస్త్రి.

Collection, editing & enhancement Digital works by B SomeswaraRao
A Somupadma Presentation

About Artist Vaddadi Papayya and his rare interviews

Edit by Somupadma

ప్ర: మీకిష్టమైన చిత్రకారులు మీరు వాడే కలర్స్ బ్రష్‌లు చేయగ్గు విశేషమా? నంద మామ ఏర్లం తెలుగు మామ్మ్రత్రి. కలర్ మునుపటి స్పష్టత ఎందుకు లేదు? ఇది చేతి లం ప్రాంతా?

జ: చిత్రకారులంతా ఇష్టమే. ఆ రోజుల్లో చిత్రకళ ఇంతలేనా వెలిసింది. దానికి ఉమ్మడుగు 'రాజా రవివర్మ', రవివర్మ చిత్రాలు చేసి ఇష్టంలేనా ఒకానొకప్పుడు లేదు. అవి ఇప్పటికీ దా కన్పించవు. 'రాజా రవివర్మ' చిత్రాలు సైమాల్ మహారాజా పేలస్, అరిత్ర మ్యూజియాల్లో దాచారు. నాకు రవివర్మ కంటే ఎక్కువ అభిమానం ధురంధరుడు మరాఠీ బొంబాయి కళాశాల ప్రిన్సిపాల్. ఇండియన్ మెటీరియల్స్ వాడతా. ఇది వరకు విశేషాంశే వాడే వాళ్ళం నందమామ ప్రేం టింగ్‌లో చాలా మార్పులు వచ్చాయి. పూర్వంలా లేదు. టెక్నిక్‌లు మార్పు చేం దాయి.

ప్ర: అన్‌వైస్ అర్ట్? నెచ్చెలి అర్ట్‌ం తీరి? ఏది ఇష్టం. ఏది గొప్పు?

జ: అన్నీ ఇష్టమే. దేని గొప్పతనం దానిదే.

ప్ర: అలాగే ఉత్తర భారత, దక్షిణ భారతం కళారీతులు?

జ: దక్షిణాది శిల్పమే గొప్పది. దీనిలో ఉత్త రాది ఎక్కువ? ఒకప్పుడుండేదేమో అది గొం ధార శిల్పంగా మలో బూపంగా.

ప్ర: ఆజంతా ఎల్లోరా శిల్పాలు అంధ్రుల వేనా? వీటిపై మీ అభిప్రాయం?

జ: వెర్పలేదు. ఏ శిల్పాలు మాడలేదు.

ప్ర: అల్లుడగారి నమ్మగాంధ్ర సాహిత్యం నచివారా? అయిన దానిపై ఇంకా పరిశో ధనలు చేస్తున్నారు.

జ:... కాని ప్రజలకి అప్పటి అభిరుచి ఎప్ప టికీ లేదు. ఒకానొప్పుడు అంధ్రప్రజ ఉన్నారి సంపికలు వచ్చాయంటే ఎలాగోలా సంపాదించి ఉంచుకోవాలి.ఇప్పటివ్వరకుంది!

స్వాతంత్ర్యం ఎ

న్నాళ్ళ అది తగ్గిపోయింది.. అని చార వచ్చారు.

ప్ర: పాయ్యగారూ! స్వాతి వారపత్రికలో తం మధ్య మీరు రెండో కవర్ పేజీలో సీరియల్‌గా వేస్తున్నారు గదా అదేమిటో అర్థం కావడం లేదు. ఐదు ఐయనంతి అని అంటూ...?

జ: క్వాట్స్.. చిత్రకళ. పైన చిత్రం శ్రీంద కర. మంచి అర్థవంతంగా ఉంటుందని. రెండో వచ్చాయి. కళ దానికి చిత్రం. ఆ బొమ్మ మాస్తూ ఆ కథ చదువుతూంటే ఆ దృశ్యం మీకు ప్రత్యక్ష మవ్వాలన్నది నా ఉద్దేశ్యం.

ప్ర: శ్రీశ్రీని గాక విశ్వనాథ, కృష్ణశాస్త్రి వ

ంటి వారిని చూశారా?

జ: లేదు అని ముక్తసరిగా చెప్పారు.

ప్ర: శ్రీశ్రీపై కమ్యూనిజం పై మీ అభి ప్రాయం?

జ: శ్రీశ్రీ మీదనే చేతి చెప్పేదేముంది. ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిజాన్ని ఇష్టపడని వారంటూ ఉండరు. రష్యా విధానాన్ని అంద రూ కోరరాదు. శ్రీశ్రీ లాంటి ఎంతో సమర్థవారాలు, క్రొత్త పుంతలు త్రొక్కిం వారు. చాలా అద్భుతంగా!

ప్ర: మీ కిష్టమైన అంతర్జాతీయ జానీయ నాయకులు?

జ: గాంధీని మించిన వాళ్ళెవరు లేరు. గాంధీజీ అంటేనే ఇష్టం. అయినవి ఇప్పుడు అందరూ అనుసరిస్తున్నారా?

ప్ర: ఇంత యిలా ఎంతకాలం చిత్రకారా సేవ చేస్తారు?

జ: ఎంతకాలం...? ఓపిక ఉన్నంత కాలం!!!

ప్ర: మీ తదనంతరం ఎవ్వరికైనా మీ వారసు చిత్రకళ నేర్పుతున్నారా?

జ: ప్రత్యేకంగా ఒకరికి నేర్పాలని లేదు. ఎవ రికైనదుమీద వుంటే వారే నేర్చుకుం టారు. ఎవ్వరైనా వస్తే నేనెప్పుడు నేర్పుగట్లే ఓపికలో లేదు!

ప్ర: మీ అభిమానులు లెటర్లకి వెంటనే జవాబులిస్తుంటారా? అవసరే ఉండురా?

జ: లెటర్లో వారి అంతరంగం తెలుస్తుంది గదా! వారి అంతరంగాన్ని అట్టే వుంటుంది.

ప్ర: మీ కృషి చిరకాలం రామన్న తరాలకి అందేయడానికి మీరు తీసుకొంటున్న శ్రద్ధ ఏమిటి?

జ: నా కలంటే ఆశే లేదు. రామన్న తరాలకి నాని జ్ఞానం వుందాని కూడా లేదు. కోటి విద్యలు కూటి కొరకే అన్నది నా ఉద్దేశ్యం.

ప్ర: మీకు,తృప్తి కల్గించిన చిత్ర రాజం మీది ఉందా?

జ: అప్పటిలోనూ నా రాజాను అభిప్రా యాలు తెలుపుతూనే ఉన్నా ప్రత్యేకంగా లేవు.

ప్ర: తెలుగులో పారరదేశంలో ప్రస్తుతం ప్రముఖ చిత్రకారులు ఎవ్వరు?

జ: ఇప్పుడు చిత్రకళకి ప్రాధాన్యం పెరుగు ది. కలర్ ఫోటోగ్రఫీ వచ్చిన తర్వాత దాదాపుమరుగైంది. మన తెలుగులో ముఖ్యంగా

మొదటి రామన్న రామారావు. అయిన రాజాను చిత్రం గొప్పతనం చెప్పడాన్కి నా శక్తి చాలదు. ఆ తర్వాత అదని బాపిరాజు గొప్ప భావుకుడు. చిత్రకారునిగా కంటే తన సమర్థవారపనం ద్వారా బాగా వ్యక్తపరిచా రమకుంటా. చేతి పనితనాలు తనలో అభి ప్రాయాలు లోపం 'ఇన్‌ట్యూషన్'లో ఉండే సౌందర్య కాంక్షని రామన్న రామారావు చిత్ర రించించినట్లు మరెవ్వరూ వ్యక్త పరచలేదు.

ప్ర: కమ్యూనిస్టు దేశాం చిత్రకళ రష్యా పైనా వంటి మరియు బపిన్ చిత్రకళపై మీ అభి ప్రాయం?

జ: ఇప్పటికీ చిత్రకళలో స్టాండర్డ్ అంటూ

ఉండంటే ఎక్కు రష్యన్ చిత్రకళకే ఉంది. ఒకప్పటి ఇక్కడ చిత్రకళ అంతా కూడా ఇప్పుడు రష్యా చిత్రకళగా చెప్పొచ్చు. పైనాది రెనెసెన్స్ అర్ట్ బపిన్ పైనా కళలు అంత ప్రాధాన్యమైనవి కావు.

Collection, editing & enhancement Digital works by B SomeswaraRao
A Somupadma Presentation

Edit by Somupadma

ప్ర: ఒక్కొక్కగాయకునిది ఒక్కొక్కటునిది అలా కళాకారులకి తమదైన ఒక్కొక్క బాణీ వుంటుంది. అలాగే తెలుగువాట చిత్ర కళలో వడ్డాది పాపయ్య బ్రాండ్ ఇది అని చిరస్మరణీయం చేశారు. మీ బ్రాండ్ అను సరించే వారున్నారా?

జ: వారి వారి వ్యక్తిత్వాలు పాంత బాణీలు ఉంటాయి. వారి ప్రత్యేకత ఏదో ఒకటి కన్పిస్తుంది.

అభిమానులే చెప్పాలి. నన్ను అనుసరించే వారూ ఉండవచ్చు.

ప్ర: మీరు సాహిత్యం అంతా చదివారా? చరిత్ర ఎప్పటికప్పుడు ప్రపంచం గురించి తెల్సుకోవడానికి దిన పత్రికలు చదువు తారా?

జ: ఇంత వరకూ చాలా చదివాను. ఇప్పుడు లేదు. పత్రిక అసలే లేదు.

ప్ర: మీరు యోగులు బాబాలు అమ్మలు గురువులు వగైరా వ్యక్తుల్ని దర్శించారా?

జ: పిల్లమీదా మహాపీఠములే వాళ్ళ మీదా ఏ నమ్మకం లేదు

ప్ర: శ్రీ ఎన్టీరామారావు గారు మన ముఖ్య మంత్రి గారు 'రాజర్షి విశ్వామిత్ర' చిత్రం తీస్తానంటున్నారు. మీరు దీనే వుంటారు. కళాకారులుగా మీకూ ఒక అభిప్రాయం వుంటుంది కదా! మన దేశంలో ఏ భాషా సినీ నటీనటులైనా సరే, మనకు పాత్రకి ఎవ్వరు సరిపోతారంటారు? అంటే మీ ఊహకి వాళ్ళు తగరను కోవచ్చా?? మీ ఊహా ప్రకారం మనకని అద్భుతంగా సృష్టించి తెలుగు వాళ్ళకి అరిదీయు రాదా? హిందీ తెలుగుల్లో ప్రసిద్ధ అందగత్తెలు.. శ్రీదేవి ఉంది. జయప్రద ఉంది మరెవ్వరైనా...?

జ: మన సినిమాలు మాడడం లేదు. ఇంక ఆ మనకి వెలా చెప్పను. అయితే ఎన్టీఆర్‌కి తగిన మనకని మాడడం చాలా కష్టమే అయిన విశ్వామిత్రునికి తగిన మనకని వెదకడం చాలా కష్టం అన్నారు.

ప్ర: పోని మీరు ఆర్టిస్టుకదా కవులు దేవ కన్యలని ఒక్కొక్కరు ఒక్కో రకంగా వర్ణిం చారు. దేవులపల్లి కృష్ణశాస్త్రి గారు ఊర్వశి పై కావ్యం రాశారు. మరొకరు మరో రకంగా.. అలాగే ఈ మనకి ఇమ్పిరేషన్ మీద మీరో చిత్రం ఎందుకు చిత్రించరాదో..?

జ: ఆ ఉద్దేశ్యం లేదు.

ప్ర: జ్యోతిష్యం గ్రహ నక్షత్రాలు అని అం టూంటారు కదా పీటిపై మీ అభిప్రాయం?

జ: ఏమీ ఊహాలుగా కొట్టి వేయలేము. శాస్త్రీయంగా ఏమీ రుజువు చేయవచ్చు. అవి సైన్స్‌లో లాగమే. వాస్తవానికి మానవుడు ఆరోగ్యంగా జీవించడానికి అనువైన విజ్ఞానం ఉంది. పరిశోధనలు అర్కిటెక్చర్ ఉపయో గం మాశారు. మనం ఆరోగ్యం అర్థాయుష్కం ఏమీ మనవాళ్ళు మాశారు.

ప్ర: ఆర్టిస్టులు అనే వారు స్త్రీ పురుషుల్లో ఎవ రైనా కావచ్చు. ఆర్టిస్టు అన్నవారు నిజ ఆత్మ ముట్టా ప్రపంచమంతా సౌందర్యాన్వేషణ లో మానవత్వం కోసం వెదుకుతుంటారు కదా!

ఇందులో భాగంగా ఒక కళాకారిణి అందమైన పురుషుల్లో సౌందర్యాన్ని అలాగే పురుష కళాకారుడు అందమైన స్త్రీలో సౌందర్యాన్ని పరిశీలించడం నేరమంటారా? అంటే మన హిందూమత సంబంధం ద్వారా ఇది నేరమేమో..!

అలా అయితే ఇక కళకి వ్యక్తిత్వం ఏది? సమత్వం కోసం అగితే కళ మనిషేదా?

జ: ఇప్పుడు స్త్రీ ఆర్టిస్టులు ఎక్కువగా చిత్రి స్తున్నారు. వాళ్ళ కూడా స్త్రీ చిత్రాల్నే ఎక్కువగా చిత్రిస్తున్నారు. కళకి ఈ అవధు లుండరాదు. కళకి తప్పనిసరి ఎంచరాదు. మరో ముఖ్య విషయం ఆర్టిస్ట్ సృష్టినే గ్రహిం చాలి గాని ఆ ఆర్టిస్టు యొక్క వ్యక్తిగత విషయాల్ని కొంచెమాంగా తీసుకోవడం తప్పు!!

ప్ర: కళాకారులు తమదైన ప్రపంచంలో ఎక్కువగా జీవిస్తుంటారు కదా! ఎక్కువ మంది మూడ్ రావడం కోసమో లేక ఇన్‌స్పిరేషన్ కో మద్యానికెక్కువగా అలవాటు పడడమో.. లేదా ఇతర లోగాలు వ్యామోహాలకి లోనవడం ఎక్కువగా కన్పిస్తుంటుంది. అలా కాకుండా తమ కళని సృష్టించేటప్పుడు వాళ్ళ ఎక్కువగా ఉండడాన్ని మీరు ఊహించగలరా?

జ: తన్మయత్వం, లీనంకావడం, తమ్ము నేయడం వాళ్ళ లేదు. కోటి విద్యలు కూటి కొరకే ప్రతి వారు ప్రయత్నం ఏదో చేయాలి. వల్లరూ మెచ్చే పని చేస్తే వల్లరూ ఆదరిస్తారు.

ప్ర: మన వాళ్ళు ప్రతిదానికి పైసలు సరుకుని కోరుతూంటారు. అలాగే చిత్ర కారులూ మాకిని పైసలు కొరకితే వాళ్ళు అప్పా వాళ్ళ గొప్పగా మా చిత్రాలు మరింతగా వచ్చేవి కదా అని అనుకోనేవి, ఉన్నాయంటారా?

జ: నేను డబ్బు కోరను. మన వ్యక్తికి వస్తువునే కోర్తాను. అలా అడిగేటా కోరితే ఈ దేశం ఇంకా ఎంతో అభివృద్ధి చెందేది.

ప్ర: మీ దృష్టిలో 'రిప్పాంగా ఏదో ఒకటి ఉంటుంది?

జ: ఏది ఉండాలో నిర్ణయించు కోలేదు. ఈ అర్థరాత్రి ఏదో వెదకి ఉండుగంను! (అర్థరాత్రి ఇంటర్వ్యూ జరిగింది అనుకో కుందా)

ప్ర: విశ్వనాథ, కృష్ణశాస్త్రి వంటి వగైరాల్ని చదివారా?

జ: ఛస్ట్ పాఠం మంది పత్రికలు అచ్చిరకాలు అయా పదమ్మంతు తగినట్టు అర్థం చేసు కొంటూ చదువుతూ వచ్చాను. తెలుగులో మొట్ట మొదట వచ్చిన పత్రికల్ని నేటి వరకూ గమనిస్తూ వచ్చాను.

ప్ర: మీమ్ము పత్రికలో ప్రోత్సహించిన దెవ్వరు?

జ: చందమామలో, ముఖ్యంగా చక్రపాణి గారు ప్రోత్సహించారు. అయినకి అప్పు కళం యందు అభిమానం, ముఖ్యంగా చిత్రకళ యందు. అప్పు కళాంగాలో కూడా, చందమామ నెంచి 'చందమామ'కి తీసుకెళ్ళారు. యువ (యువ పత్రిక)లోని ఆర్ట్ పేపర్ చిత్ర కళకి యువలో తగు స్థానం కల్పించింది అయిన గారే.

ప్ర: మరి స్త్రీపతి వారి పత్రికలో...

జ: వారు కోరారు. ముఖచిత్రాలు కలర్‌లో, లోపల సింగిల్ బ్లాక్ అండ్ వైట్ కూడా ఇస్తున్నాను.

ప్ర: రకరకాల పత్రికలు ఒకప్పుడు యువ మానవత్వికలో ప్రచురించారు కదా. అంటే గుమ్మడి కాయని ఒక పత్రిక, అదే ఆకారం గల వస్తువుని ప్రక్కన చేసే వారు. అదే రకంగా నన్ను చూసి ఆర్టిస్ట్‌గా ఎలా పోల్చి వచ్చో అంటే అయా, వస్తువుల్లో పోల్చి చెప్ప మంటే..!

జ: (నవ్వు) ఆ భావాలు ఆ కాలం అప్పటి మాట ఇప్పుడు చెప్పలేనన్నారు.

Collection, editing & enhancement Digital works by B SomeswaraRao
A Somupadma Presentation

About Artist Vaddadi Papayya and his rare interviews

ప్ర: ప్రతి ఆర్టిస్టుకీ ఏదో అంచాలు ఉండక పోదు కదా. వాళ్ళ అంచాల్లో ఒకే వ్యక్తి ఉండడం మాత్రం నీ విషయం కాదు. నిజం చెప్పాలంటే అంచాల్లే లేని ఆర్టిస్టు ఉండడు, అన్న నానుడి ఏర్పడి పోయింది! అలాంటి లేనిది, అతనేం ఆర్టిస్టు అన్నంతగా అన్యథా భావించ వద్దు. మీ విషయమట్టుకు.. ఆర్టిస్టుకి ఆత్మ ఫ్రస్ట్రేషన్‌కై అనుసంధానంగా జీవిస్తే ఒక దానిని అశ్రయించక తప్పదు గదా!?

జ: వద్దు.. నాకు ఏ అంచాల్లు లేవు. కాని ఆనందపాలు సేవించడం మాత్రమ్మాత్రంగా నాకు వస్తుంది లేదు. అయినా నిత్యం ఇవి తప్పవు అన్నారు కేవలం అలు పక్క మనం. తీరిలో ఇక మరేం కలుగుతుంది.

ప్ర: లిథోగ్రాఫ్ దాన్నెప్పి ఆర్ట్ గురించి, మొదలిట్టా చిత్రం గురించి మీ అభిప్రాయం?

జ: ఆ.. దానిలో కవిత్వం ఏదో ఉన్నదని చూడు. నాకేం అర్థం కాలేదు. అయితే ఒకే వరల్ చూస్తే కవిత్వంమనగా 'కవిత్వపెర్ఫెక్ట్' ద్వారా చెప్పేటి. నాకేం విశేషం కనిపించ లేదు. ఒకేవరల్ చూస్తే చెప్పగం చేమో.. అయినా ఇలాంటి "వెరైటీ స్టైల్స్' ఎన్ని లేవు?!

ప్ర: పికాసో ఆర్ట్ గురించి..?

జ: అతని తొమ్మిదు పిరియడ్‌గా మని కొన్నాయి. అంటే త్రీ త్రీ అని భావిని పాలకీయానికి ఎలా ప్రయోగించాడో అలాగే పికాసో అని చిత్రకళని రాజకీయం రాసాంతం కక్షమంతంగా ఉపయోగించాడు. అయినప్పటి పికాసో చిత్రకళలో బాగా ఉపయోగిం చాడు. ఏ కళ అయినా అర్థవంతంగా ఉం టేనే ప్రయోజనం. అవలు కళల్ని శిల్పం కోసమో దంతానికో గారడీలు ప్రదర్శించ బూనడం లాత్కారిక్రం. చిత్రపుయోజనం. చిత్రకళ ఇంచుమించు కవిత్వ రచనలో సమంగా పయనించడానికి నేను ప్రయత్ని స్తుంటాను.

ప్ర: మీరు చిత్రకళ నల్లబూ ఇండుగా నేయగలరా? లేక ఏకాంతం కావాలా?

జ: ఏకాంతంలోనే గీస్తాను.

ప్ర: హాలివుడ్ చిత్రాలు, టెక్నికల్, టెన్ కమాండ్‌మెంట్స్, క్లియో పాత్రా వంటివి చూశారా?

జ: నాలా చూశాను అప్పట్లో. ఇప్పుడేం చూడడం లేదు. కారణం అంత గొప్పకథలో ఏమీ రావడం లేదు. నేటి నిజాలు తప్ప నోటితో చెప్పకూడు బజారు నిజాలు తప్పలేం కదా!

ప్ర: హాలీవుడ్ నటుల్లో ఉన్న రాజనం.. చక్కటి చిత్రకారుడు.. చక్కటి కంఠస్వరం, అని నేను ప్రశ్నించగా దానికి జవాబు నేరుగా కాక మొత్తంగా చెప్పారు.

జ: ఏమ్మా అన్నది వ్యాపార కళ. జీవనశైలి వ్యాపారి కోరుకోవడం వ్యాధుం కూడా! వ్యాపారం అన్నది పరిణామం చెందుతూనే వుంటుంది!! ప్రజల బలహీనత వ్యాపారం!! ఏమ్మాకి కావాల్సినది పిరమ్మర. రమ్మర కేదు. జవ్ జానాల్యంలో ఎన్ని బలహీనతలు ఉన్నాయో అన్నిటిలో రమణంపాదన మాత్ర మే వ్యాపారం కదా. తప్పేం లేదు.

ప్ర: లట్టి చిత్రకారుల్ల పాతాళ బైరవి వంటి పాత చిత్రాలలో గొప్ప ఆర్ట్, అయా సెట్టింగ్ లలో జానపద కాలం నాటి ప్రాచీనత్వం గొప్పగా చూపారను కుంటు న్నాను. మీరే మంటారు?

జ: పిటిక్సా గొప్ప ఆర్ట్ డైరెక్షన్ కలవి చాలా ఉన్నాయి. దానికి రాజా మాధవపెద్ది గోంజే మ్నాలేమే.. చెప్పకోదగ్గవాడు. తెలుగువారం మహేంది అంటే. కొల్లాపూర్ నుండి దిగు మతి చేశారు కొందరు కాని గోంజే 'చంద్ర హారం' చిత్రంలో. అక్కడ ప్రజ్ఞ మీరు చూడ లేదా?! అని నన్ను ప్రశ్నించారు.

ప్ర: ఇప్పుడు ఆర్ట్ నేర్చుకోవాల్సి వారికి కొత్త వారికి మీ సలహా?

జ: ఇప్పుడు నేర్చుకోవాలి ఎవరికుందన్నారు వారలో.. అంతా బ్రతుకుతెరువుకే. ఈ డ్రైవింగ్ ఇన్‌స్టిట్యూట్లలో కూడా దానికే బాలు నేర్పుతారేమో! అన్నారు. అంతా మెకానికల్ ఆర్ట్ గ్రాఫిక్ ఆర్ట్, స్కెచ్ ఆర్ట్.. అన్ని పెంటింగ్ టెక్నాలజీకి సంబం ధించినవే.

ఒకానొకప్పుడు చిత్రకళ అన్నింటికొన్న ది నేర్పడానికి అక్కర్లేదు. రాయ్ చౌదురి అద్భుతమైన చిత్రకళని తెలుసు వాళ్ళకి మద్రాస్ కళాశాలలో నేర్పాడు. నేడు అ తరం లేదు. దిగ జారి పోయింది. ఇంకా మిగిలి వున్నది జేమోపాధి మాత్రమే. ఒక వ్యక్తి కళ కళకొరకే.. నేడో కాను కోసం బాటి కోసం నేర్పిస్తున్నారు. పరిస్థితుల ప్రభావం కదా!

ప్ర: ఎస్టిలర్ గార్ని ప్రేమించారు. మంచి సాంగ్ గార్ని అభిమానిస్తున్నారు కదా ఇంత కాలం మద్రాస్‌లో ఉండగా వార్ని కలిశారా?

జ: లేదు. నాకు దుర్గుణమో సద్గుణమో నా తాలూకు మనస్తత్వం ఏమంటే ఎవర్నైనా యాచించడం. గొప్ప వాళ్ళని చూడాలనీ, వార్ని పరిచయం చేసుకోవాల్సి కాంక్ష ఎప్పు డూ లేదు. వ్యక్తి ఆరాధన లేదు. ఆ వ్యక్తి తాలూకు స్పష్టగుణాలే నాకిష్టం.. మీరు కూడా వాయందు వ్యక్తిగత అభిమానం పెట్టు వా ఆర్ట్‌నే ప్రేమించండి.

ప్ర: జైన.. బర్మా.. ఆర్ట్ గురించి..?

జ: మంతవరంగా ఆర్ట్ విస్తరించింది. జైన శిల్పం, వారి తాత్వికత పరి మిస్తూనైనవి. బర్మా శిల్పం గుహల్లో మ్మావద్వారాలం వద్ద, సింహ పిరమిడ్ ఎదుగుదలుగా. మ్మాపాల లోపం శిల్పం ఉండదు. మీరు అమరావతి దగ్గరే కదా ఎందుకెళ్ళారు..? సాంచీగేట్ తోరణంలో అద్భుతమైన శిల్పం చూడండి.

ప్ర: హిందువులం కంటే ముందు బర్మాలూ జైనులే ఈ గుహ చిత్రాలకి శిల్ప కళకి అలదు కలకి అద్భుతం చదివిన గుర్తు.

జ: నిజంగా హిందూమతం ప్రాచీనం కాదు. ఇందులో ఎన్నెన్నో మిక్చర్ అద్భుతంగా జరి గాయి. కాని నేటికంటే ప్రాచీనమైన.

ప్ర: ముస్లిం... యూరప్ ఆర్ట్..

జ: వాళ్ళకి ఆర్ట్ వుంది. చిత్రకారుడ మొచ్చిన మహమ్మదీయులకి ఎంతో కొంత ఆర్ట్ ఉంది. క్రైస్తవులకి వారి చర్చిల్లో ఎంతో ఉంది. గ్రాఫిక్ కళ వగైరా..

ప్ర: అంటే మత పరంగా జరిగిన మంచిల్లో ఎక్కువగా అయా ప్రాంతాల అయా జాతి యుల పరంగా గొప్పగొప్ప జీవాలు బహుత్మక భావనలు చిత్రంగా స్థిరం కావడాన్కి తొడ్ప డ్డాయన్నమాట!

జ: ఏకంగా....

ప్ర: దైవీయంకి...?

జ: మొట్టమొదట శిల్పకళ దైవాలో పుట్టింది.

ప్ర: గాంధార శిల్పం..?

జ: కాబూల్.. కాంధహార్.. మన (మహా) భారతంలో గాంధారి కాంధహార్ అనబడుతుంది. అయితే పర్షియన్ వాళ్ళ, హైందవం, అయు గ్రీకుల భావాలు ఇందులో వ్యక్తమౌతాయి.

Collection, editing & enhancement Digital works by B SomeswaraRao
A Somupadma Presentation

About Artist Vaddadi Papayya and his rare interviews

Edit by Somupadma

ప్ర: అన్ని దేశాల గురించి ఖండాల గురించి చెప్పారు మరి అమెరికా ఖండం మాటేమిటి?

జ: దేవకెసింగ్ దేశం ఏ మాత్రం లేనిది. ఎలా సాధ్యం?! ఏమో చెప్పలేం.

ప్ర: సైబీరియా వంటి దేశంలో...?

జ: మీరు తెల్సుకోవాల్సింది. వారు తెలియదు. అని నిరాడంబరంగా అన్నారు.

ప్ర: మీరు విస్తృతంగా తిరుగుతుంటారా?

జ: లేదు. నా ఆరోగ్యం రీత్యా.

ప్ర: మిమ్మల్ని ప్రశ్న వెట్టాను నాకీ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞుణ్ణి...!?

జ: నా లక్ష్యని ప్రేమించండి. అంతే అన్నారు. వ్యక్తి ఆరాధన పద్ధన్నారు (ఇదే మాట అదే భావం పదేపదే మహామహీర్ల సంభాషణల మధ్య నాకా మాట్లు వస్తూనుంటాడు).

ప్ర: అయ్యా శ్రీశ్రీ బ్రతికి ఉన్నంతలో వెట్టించుకోలేదు. ఇవాళ అయన కంకాళ్ళని గల పేపులు కావాలంటే వెడ్డగా అభించడం లేదు. అయన గురించి ప్రతిదీ ఇప్పుడని ఎంతో ఎదువైనవి. కేవలం తరానికొయి గొప్ప చిత్రకారుడు మీ వంటి వారిని జాగ్రత్త వెట్టాలన్న కాంక్షతో మీవయిన విభిన్నాభిప్రాయాలు విశేషంగా మీ అభిమానులకి అని తెలియాలి. ఆ తర్వాత కావాలనుకున్న వారు అని దుర్లభం.. అలభ్యం అవుతాయి.

జ: (నవ్వి).. ఏ వ్యక్తి అయినా బ్రతికి ఉండగా వెట్టించుకోరు. పోయాక ఏ రాజకీయ ప్రాపకానికో మరే స్వార్థానికో వేలం వెర్రికో అర్రబడ్డారు.

(శ్రీశ్రీ గురించి అయనంత అయనే స్వంతంగా ఇ ముఖ్య విషయం చెప్పారు. శ్రీశ్రీ ఏ ఎరిగినంత ఏకరువుగల అనంతవాణి వ్రతిరాసులో కలుస్తూంటే వారు. ఓ పోటో ఇచ్చారు. ఎప్పుడంగా అది పోయింది. అది శ్రీశ్రీ తాలూకు లాస్ట్ పోటో. దానికి పైన తల మాత్రం నేలుంది. క్రింద అంతా ఆస్థిపంజరం మాత్రమే నేలున్నాడు.

నిజమే అంటే మనిషికి ఎదాలపైన బ్రతుకు మాత్రమే! అతనికి తంకాలు వుంది. అది ఒట్టిది కాదు. అందులో శక్తిమంతమైన భావాలున్నాయి. మనిషంటే శరీరం కంటే భారీతనం అని కాదు. అని తెలియజెప్పడం అన్నారు. అతని అభిప్రాయాలు ఎంత ఇన్స్పిరేషన్ భావాలో చెప్పేంతవరకు. భావికి కొత్త రూపం చెప్పేంతవరకు. ఎంత ఆవేశం..!)

అయినా అయన కంకాళ్ళ పేరు పేరుశర్మలాగా మంచి పద్ధారు. ఎందుకు? ఉన్నత్తి ఎవరి ఇష్ట వారు చేస్తు వస్తారు. నా గొప్పేం లేదు. నా పరంగా ఏదీ భ్రమణం ఇప్పుడు ఎలాంటిదోనడం లేదని ఇష్టంగా చెప్పారు. నిజానికి అయినప్పటికీ ఇంకోసారి జేసీ అయ్యే చేతుడు తోడని ప్రశ్నల్లో ఇంటర్వ్యూ చేశా అయన చే పరిచయమయినా. అనామకుడిగా ఏదైనా రాయమంటే మా పోటోల్లో పోటుగా పత్రికలో పంపిస్తానన్నారు. ఇంటికి వచ్చాక మేనకకు మే పంపమన్నా దీనికి మంచే నాకై ఓ స్థానం నేరారు. నేను కోరిన మేనకకు మే పంపారు. ఒకటే విచారం, నేనలు చాలా బాధలుగా నా ఉంది.

● మంగెన గంగాధరరావు

Collection, editing & enhancement Digital works by B SomeswaraRao
A Somupadma Presentation

About Artist Vaddadi Papayya and his rare interviews

Edit by Somupadma

వడ్డాది పాపయ్యగారి 'ప్రథమ వర్ధంతి' సందర్భంగా ప్రత్యేక నివాళి



వ.పా. చిత్రకారుడు మాత్రమే కాదు. రచయిత, కార్టూనిస్టు కూడా. యువ, చందమామల్లో ఎన్నో కథలు, గల్పికలు రాశారాయన. పౌరాణ, క్రీడ, దేవులపల్లి అయన భావగీతి కవులు అలాగే వంగీ తమంటే ఎంతో మక్కువ. రాగాలను అభిరుచులు కల్పించిన అరుదైనదు తీయ పొక్కటీ కరుణశ్రీగారి ఉదయశ్రీకి అయన వేసిన బొమ్మలు ఎంతో పేరు సంపాదిం చుకొన్నాయి.

కళ నైజలను అయుధం లాగా కాక బాగ కలా ఉపయోగపడాలని అయన ఆకాంక్ష. చిత్రకళ, చూసేవారికి మనశ్శాంతిని కలి గించాలని అయన అభిప్రాయం. కళను ప్రాచుర్యంలోకి తేవడానికి ఏర్పాటు సాహసం, గారడీ చేయాలని అయన తరుచూ అంటుండేవారు. అరుదైన చిత్ర కళను అతిగా అభిమానించిన వ్యక్తి వ.పా.

సంకేతాత్మకమైన కళ ప్రాచీన భారతీయ సంప్రదాయమేనని, మన దేవుళ్ల రూపాలన్నీ సంకేతరూపమైనవేనని అయన చెప్తేవారు.

వ్యాసం: బి.వి. సుబ్రహ్మణ్యం
ఫోటోలు: ఎస్. అప్పారావు

వ.పా. సంతకం

వ.పా. సంతకం కూడా ఎంత శృంగారంగా, గూఢంగా, తాత్వికత నిండినట్లుగా వుంటుంది. o|o అనే సంతకానికి అయనే అనేక వివరణలిచ్చారు.

1. అటు ఏమీ లేదు, ఇటు ఏమీ లేదు మధ్యలోని నేను మాత్రం వాస్తవం.
2. అటుకన్ను, ఇటు కన్ను మధ్యలో దృష్టి
3. గతం శూన్యం, భవిష్యత్తు శూన్యం, వర్తమానం మాత్రం చిత్రకారుడు.

గత డిసెంబరు 30వ తేదీన తాను చిత్రించిన అప్సరసలు, అనలు మరూ పిలవాన్ని మారబూనికి సిద్ధమై స్వర్గానికి వెళ్ళిపోయారు, వ.పా. అయన సృష్టించిన వేలాది చిత్రాలు, అభిమానులు, స్నేహితులు దగ్గర భద్రపరచి వున్నాయి. పిట్టగోడపై నేత కింది, కళింగోలలోని అయన ఇంటిని బాలీయ సంపదగా భావించి, మ్యూజి యంగా మార్చడం మాత్రమే మనం అయ నకు అర్పించగల నివాళి. వైతుత్వం, నైజలు కళ్లు తెరచి, తమ కళాసంపదను కలకాలం కాపాడుకుంటూరావే అశిద్దాం.

Collection, editing & enhancement Digital works by B SomeswaraRao
A Somupadma Presentation

About Artist Vaddadi Papayya and his rare interviews

Edit by Somupadma

వన్నెల వనిలో రంగుల పావురం

తెలుగు బొమ్మల అందాల కొలువులో మరువురాని మనోహర వర్ణచిత్రం వడ్డాది పాపయ్య. దామెర్ల రామారావుగారి తర్వాత తెలుగు బొమ్మకు గౌరవం, ప్రతిష్ఠ ఇనుమడింపజేసింది ఆయనే. గత అరు దశాబ్దాలలో వ.పా. చిత్రకళను అనవరతం పరిపోషిస్తూ వచ్చారు. పరిగ్గా గీత గీయలేని వారంతా ప్రముఖులుగా ప్రసిద్ధి పొందుతూ వుంటే, వ. పా.గారు మార్గం మన్నాలకు, పొగడ్తలకు దూరంగా, నిరాడంబరంగా చిత్రకళా సరస్వతీ ఉపాసనలో తమస్సులాంటి జీవనం గడుపుతూ వుండిపోయారు.

1921 సెప్టెంబరులో శ్రీకాకుళం జిల్లాలో, నాగవళి తీరాన ఓ మధ్య తరగతి కుటుంబంలో జన్మించిన పాపయ్యగారికి తొలి గురువు ఆయన తండ్రి శ్రీరామమూర్తి. చిత్రకళోపాధ్యాయుడైన తన తండ్రి బొమ్మలు రచించే పద్ధతిని శ్రద్ధగా పరిశీలించిన పాపయ్యగారు ఓ హనుమంతుని బొమ్మతో చిత్రకళారంగంలోకి కుంచెమోపారు.

1921 సెప్టెంబరులో శ్రీకాకుళం జిల్లాలో, నాగవళి తీరాన ఓ మధ్య తరగతి కుటుంబంలో జన్మించిన పాపయ్యగారికి తొలి గురువు ఆయన తండ్రి శ్రీరామమూర్తి. చిత్రకళోపాధ్యాయుడైన తన తండ్రి బొమ్మలు రచించే పద్ధతిని శ్రద్ధగా పరిశీలించిన పాపయ్యగారు ఓ హనుమంతుని బొమ్మతో చిత్రకళారంగంలోకి కుంచెమోపారు.

తొలి రోజుల్లో రాజా రవివర్మ, దామెర్ల రామారావుగార్ల శైలిని అనుకరించినా ఆ తర్వాత అంతిమంత్రి, పటుడింత్రి అన్నట్లు అంతరంతరంగా ఎదిగి తనదైన ప్రత్యేక శైలిని ఏర్పరచుకొన్నారు. వ.పా. శైలి అనిత రసార్ద్రం. శృంగార వాయికలను అయన చిత్రించిన తీరు అద్భుతం. పౌరాణిక దృశ్యాలను ఆయన నిస్పృహన్నా మనోజ్ఞంగా ప్రదర్శించి చూపారు. 'రతీమన్మథ'లను అచ్చరులు కల్పించి దివ్యశ్రీ, రంభ, తిలోత్తమ, విశ్వమోహిని లాంటి అత్తెరపన్నెలను, తెలుగువారి కమనీయత నీరి అనువదించి, వారిని అక్షరం చేసారు. వందురారి యింకి, వాగుమల్లి రూపం దిద్దుకొని తెలుగు ముంగిట పాత్రాత్మరించాయి.

ఆయన బొమ్మలలోని వర్ణనమేళవాన్ని, అలంకరణలను పరిశీలించి రూపనవారికి, ఓ మహనీయవంతం కనబడుతుంది.

రేఖాశీ, అధిపారిక, భారతి పత్రికలలో ప్రచురితమైన బొమ్మలతో ఆయన ఓ వంద లవ చిత్రకారుడయ్యారు. నీరి కళను ఉన్నంచి ముస్తాలైన వర్ణమయ చిత్రపాత్ర రంగమామ, యువ పత్రికల్లో బొమ్మలు వేసే ఉద్యోగం ఇచ్చారు. వ.పా. సిద్ధాంతంగా నీటి రంగుల అభిమాని. మామ రంగుల నైపుణ్యాన్ని నీటి రంగులతో సాధించిన ప్రయోగశీలి.

కళింగోటలోని తన ఇంటి పరిసరాల్లో లాంకి నుస్తం, ఎర్రమట్టి, బొగ్గులతో అత్యద్భుతమైన కుడ్య చిత్రాలు రచించారు. కాగితాన్ని ఉండగా పరిపేసి, ఆ తర్వాత విడదీసి బొగ్గులోనూ, రంగులతోనూ బొమ్మ వేయడం ఆయనకు ఇష్టం.

Collection, editing & enhancement Digital works by B SomeswaraRao
A Somupadma Presentation

About Artist Vaddadi Papayya and his rare interviews

Edit by Somupadma

'వపా' చిత్రం—రంగులస్వప్నం

ప్రేమకవి కోసం పరితపించే ఓ కాన్వా వాయిస్ ఓల్డ్ పెయింటర్ చిత్రించిన చిత్రం – అతడిలో ప్రజ్ఞావంతుడి లాస్యాలలో తనను తెలియా పద్మపత్రి పద్మపుష్పాలతో పాటూ వపా చిత్రం – వయోమాన చిత్రాల పింపుల్లో వ్యక్తం మనోహరాలలో చిత్రం – అతనిలా వద్దాది పాపయ్యవే

చిత్రాన్ని బట్టే 'వద్దాది' చిత్రకారులను ఎన్నో చిత్రకళ మెట్లపై నెట్టుకుని పారవలసి వచ్చుకున్నాయి. 'వపా' అన్న పెంపకాలను అర్థం – రంగుల రంగుల స్వప్నం. అయినను అవార్డులు రాలేదు. కాని అభిమానులను కొనలేదు. ఆ రసమయ చిత్రాలను కళాత్మక చిత్రాలు తనవి తీరా చూడగలవు కాని, కళాంకితమయ్యే ప్రజలుల్యాలు ఎలా చూడగలుగుతాయి?

బెంగాల్‌కాక 'పాగుడు' ఓ చిత్ర మహిళలాగా మనకు ఓ 'వపా', ఓ 'బాపు' ఉన్నారు. అయినా చిత్రకారుల్లో 'బాపు' వద్దాది పాపయ్యగారి పట్టమైన శైలి. బాపు గీతంలో ఓ వరవడి సృష్టిస్తే, వద్దాది

రంగుల్లో మమ్మాల్లుమైన శైలి సృష్టించుకొన్నారు. పాపయ్య శ్రీరామపురం తిల్లాలో నాగవరం తీరాన ఓ మర్మ అగర్ పుటుంబంలో 1921 సెప్టెంబర్ 10న జన్మించారు. అయిన తండ్రి

శ్రీరామమూర్తి ప్రాయింగ్ టీచర్ కావడం వలన పాపయ్యగారి చిత్ర కళాత్మకం అక్కడే ప్రారంభమైంది. తండ్రి బొమ్మలు గీసే పద్ధతిని శ్రద్ధగా పరిశీలించిన పాపయ్య ఓ సామమంతుని బొమ్మతో చిత్ర కళారంగంలో

మంచెకిదిపారు. తొలి రోజుల్లో నాటా రవివర్మ, తామర్ల రామారావు శైలిని అనుకరించినా ఆ తరువాత తనదైన ప్రత్యేక శైలిని ఏర్పరచుకున్నారు. 'వపా' శైలి అనితరసాధ్యమైనది. అన్నివాయిలను చిత్రీకరించిన తీరు అద్భుతం.

అయిన బొమ్మల్లోని వస్త్ర నమ్మకనాన్ని అలంకరణలను మాసిన వారికి అవి నిజ పెట్టుకున్నా మనోజ్ఞంగా కనిపిస్తాయి. పాతాళ సీతలు, ఊర్వశి, రంభ, తిలోత్తమ, మోహినిలాంటి స్త్రీలకాక యెంకి నాగమల్లి చిత్రాలు హృదయాల్ని దోచుకుంటాయి. రెండు దశాబ్దాల క్రితం 'వపా' బొమ్మల కోసం కొన్ని చిత్రాల చెట్టుబాటు అయ్యేవంటే అతిశయోక్తికాదు. యువ

Collection, editing & enhancement Digital works by B SomeswaraRao
A Somupadma Presentation

About Artist Vaddadi Papayya and his rare interviews

Edit by Somupadma

దీపావళి ప్రత్యేక సంచికలు వడ్డాది బొమ్మలతో తగేల్ మనేవి. తరాలు అలిసిపోక, ఆ కోవల్లో 'వపా'గారి బొమ్మలను పెద్ద పీటవేసేవి. మొట్టమొదట వరుసగా స్వాతి, చందమామలు వడ్డాది బొమ్మలతో తరించినవి. అంతేకాదు ఆయనిచ్చిన వరవడిని మరువలేక ఇప్పటికీ చందమామ కవర్ పేజీలు, మరో చిత్రకారుడితో ఆయన శైలిలోనే గీయించి అలాగే ప్రచురిస్తున్నారు. తెలుగు పత్రికల్లో అందంగా ప్రభావితం చేసాయి ఆయన చిత్రాలు.

'వపా'గారు పీటి రంగుల అభిమాని. అయితే ఆ పీటి వైవిధ్యాన్ని పీటి రంగులతోనే సాధించిన ప్రయోగశీలి. కళం కోణంలో తన ఇంటి పరిసరాల్లో దొరికే మట్టిని, ఎర్రమట్టి, బొగ్గులతో అద్భుతమైన మధ్య చిత్రాలు రచించారు ఆయన. వడ్డాది పాపయ్య చిత్రకళాశైలి తొలిదశ బాణీలో సాగిన ప్రాథమిక దోరణులు, ఆయనకు చిత్రకళకు మూడా ప్రాధాన్యం ఇచ్చేవారు. బొమ్మల వ్యాపకాన్ని వ్యాఖ్యానించేందుకు అక్షరాలు పనిచేసేవి. ఆయన రంగుల్లో రాగాలు పలికించడమే కాదు. మంచి గాయకుడు కూడా వపాగార్కి సంస్కృతమంటే వల్లమాలిన అభిమానం ఉండేది. ఆయన సంకేతం అలు, ఇలు మధ్య పలుపు గీత ఉండేది.

"అలు మన్న ఇలు మన్న" మధ్యన నేమన్నా పలుపు గీతగా ఒకటిగా పల్కున్నా. 'గతం మన్నా, భవిష్యత్తు మన్నా, వర్తమానమై పలుమన్నా" అని వపాగారు దానికి వివరణ ఇచ్చారు. ఆయన తనను అభిమానంతో చూడవచ్చే వారికి వ్యక్తి అభిమానం తగదని, తన అట్టనే అభిమానించమని కోరేవారు. శిల్పిగా మనోజ్ఞమైన ఇంద్రజాలం చూపించిన వడ్డాది పాపయ్య లోకానికి తెలియకుండా తనను తానే బంధించుకోవడంవల్లనేమో తాలామంది ప్రచురిత్ర అక్షాన చిత్రకారుల్లా ఆయనను పి అవార్డు రాలేదు. అయిన అకాడమీలను కళావిశిష్టులను అర్థంచేసుకోవడంవల్లనేమో ఆ మహామహులాని కళాస్పష్టికి రావాల్సిన శ్రద్ధ అభించలేదు. తెలుగువారు తెలుగును అభిమానించకపోవడం అనేది తెలుగుకు వట్టిన తెగులే మరి, అయినా అయిన మంచెద్దిన వడ్డాది మానవ ప్రతి వ్యక్తి హృదయంలో అవి చిత్రాలుగా మిగులుతాయి.

ఆ 'చిత్ర మహాయోగి' 1992 డిసెంబర్ 30న తన వ్యక్తిగతమైన కళాంకోణంలో కన్ను మూశారు. తాను చిత్రించిన అప్సరసలాగానే, దేవతల అప్సరసలాగానే మాయమైపోయి మాయలాగానికి అయిన స్వర్గానికి వెళ్ళిపోయారు. అవార్డులు, రాజకీయపత్రలు అయినను మాడకపోయినా అయిన సృష్టించిన వేలాది చిత్రాలు అభిమానుల హృదయాల దగ్గర భద్రపరచి ఉన్నాయి. ఇప్పటికయినా ప్రభుత్వం వడ్డాది చిత్రాల మ్యూజియం నిర్మాణం చేస్తే బాగుంటుంది. అప్పుడే ఒక రామోజీ రావుగారు, ఒక వడ్డాది పాపయ్య మనకేకాదు మన ముందు తరాలకు కూడా "రంగుల వెన్నెల్ని" పంచగల్గుతారు. ఆ రంగుల వెన్నెల వెళ్ళిపోకుండా జాగ్రత్త పరచగా మనం కాపాడుకుందాం!

—శ్రీను

Collection, editing & enhancement Digital works by B SomeswaraRao
A Somupadma Presentation

Edit by Somupadma

చిత్రయోగి మహాభినిష్క్రమణం

చిత్రకారుడన్నంటి కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న విషాద సమయం!

మహాచిత్రకారుడు, మహామనీషి శ్రీ వడ్డాది పాపయ్య అమరుడై, దివికేగిన వార్త. మనిషి విషాద మేఘావృతమైన దినం.

అంతటికానికే సర్వకారణమైన చిత్రకారుడు వడ్డాది పాపయ్య.

ఈ వాస్తవాన్ని ప్రపంచ చిత్రశైలిన చరిత్రలో వెలలని సువర్ణాక్షరాలలో లిఖించాలి.

కానీ ఆ మహామనీషి కళా ప్రతిభకు, కళాసృష్టికి రావాల్సిన కీర్తి ప్రతిష్ఠలు రాలేదు. చిత్రమేమంటే-ఆ చిత్రకారునికే ఆ ప్రతిష్ఠా లేదు, యశోకాంక్ష లేదు.

కానీ-అయన చిత్రించిన చిత్రాల్ని చూసిన ప్రతి వ్యక్తి హృదయంలో తరిగిపోని చిత్రాలుమిగులుతాయి.

వడ్డాది పాపయ్య తొమ్మిది "పిపా తొమ్మ" అని తక్కువ పాల్గొని, ఆ చిత్రంలోని రంగులు మాత్రమే కనిపిస్తూ, నిత్యానికి గుండె కదిలి, కళ్ళు మెరుస్తూ వాడుండేడు.

పసిబాలుడు పెదాలు, అయిన తేలికలో ఎలుపన్నులు పింగారిం చుకోవాలని తపనపడేవాడు. ఆ దివ్య హృదయంలో చిత్ర నవ నవ్యతి ప్రాణప్రతిష్ఠ చేసుకుంటే, అయిన నవనీత హృదయంలో ఒక మహాత్మాక్షర రంగుల, ఒక దివ్యసౌందర్యాల భావమాధుర్యాన్ని నిత్యం అల్లకిల్లా పుంది.

అవును-అయిన ఒక మహాయోగి!

ప్రతుకే చిత్రకావడిస్తే, సృష్టికర్త బ్రహ్మ సైతం అత్యాశువడి ఆనందపారవశ్యంతో అభినందిం చకతీయంత కనమ్మ చిత్రకారా సృష్టిని చేసి, ఏ పేరు ప్రతిష్ఠల కోసం పాకులాడకుండా, అసలు ఆలోచనా మాత్రం కూడ అవకాశం లేకుండా-

పట్టణాలకూడాలిగా స్వేచ్ఛగా న దివ్యజీవన పొంద కాన్ని గడిపిన మహాత్ముల వుంటారంటే ఆశ్చర్యం కలుగుతుంది. అలాంటి ఆశ్చర్యం కలిగించిన మహా చిత్రయోగి వ పా!

"ఇలుసున్న అలుసున్న మధ్య నేనున్నా
నిలువు గీతగా ఒకటిగా నిల్చున్నా
ఇలు రజోవలయం-
అలు తమో వలయం
సత్యమై సత్యమై నిత్యమై నేనున్నా...
గతం మున్న...భవిష్యం మున్న...
వర్తమానమై నిలుచున్నా"

ఈ విశాల యాంత్రిక ప్రపంచం లో పుట్టుకగా, దీనికి అంటని విలువైన ప్రపంచ పుటావర్తంలో సంచరించే జ్ఞాని. అయిన ప్రపంచం లోకమున దిగాల రెక్కలను, తెక్కలను అందరు.

అదో చిత్రవర్ణాల ప్రపంచం-మనం చూడని రంగుల జగత్తు-సౌందర్యంలోని కాంతులకి మించిన బ్రహ్మజ్యోతి ప్రకాశాలు చెల్లి విరిసే విశ్వం...! ఆ విశ్వమే అదే అమ్మ.

కేరం ఈ జగత్తులో తిరుగుతున్నా, అంతరంగం మాత్రం ఆ దివ్యాతీత అనంత జ్యోతిస్సుల్లో విహరించి, అందులో కనిపించిన వెలుగుల్ని, రంగుల్ని కమనీయ చిత్రకళాఖండాలుగా సాక్షాత్కరింప జేసింది.

తెలుగువారి పుణ్యఫలం వ.పా!

భారతీయుల మహాపుణ్య ఫలం వ.పా!

ఈ లోకమంతా దురదృష్టం వ.పా అస్తమయం!

అయనకి కోరికలేదు. అయన చిరపుణ్యుడు అయన కళ చిరపుణ్యం. పుణ్యుడ మిగిలి పరంధామునిలో విలీనమై దగ్ధమయ్యాడు.

అవార్డుల రాజకీయ చిత్రాలు అయనను చూడలేక పోయినా-రసాస్వాదనలు అల్లరి పెయినాయి అయన చిత్రాల్ని చూస్తూనే అనంతాలోకనాంతరాలు నిమిత్తాలయాయి. ఇప్పుడే విషాదాన్ని మిగిలిన గుండెలో, తమకొద్దే దుఃఖాశ్రువుల్ని దొర్లించి నివాళులిస్తున్నాయి.

నికటి వెలుగుల జీవితం అయన చిత్రాల్లో మనకి కనిపిస్తాయి.

స్థిరచిత్రాలేకాక, నిలువు తెలుపుల చిత్రాలు...అన్నీ కూడా ఏదో మహాసంకేతాన్ని మోసుకుని వుంటాయి.

విష్ణువు, శివుడు, పరాశక్తి, రాముడు, కృష్ణుడు, హనుమంతుడు... ఇలా దేవతలందరూ అయన చేతుల నుండే అవతారాలు ధరించారేమో!

రాజప్రసాదం రాజసమ్యాంశాలనుండి అమాయక

Collection, editing & enhancement Digital works by B SomeswaraRao
A Somupadma Presentation

About Artist Vaddadi Papayya and his rare interviews

Edit by Somupadma

లేత మనమల లాలిత్యం-అన్నివిధ నాయికల చిత్రణ-పురాణగానం ప్రాశస్త్యం-పల్లెసీమల పాడుల వయ్యారం-పాకుమార్యం-నానా సంస్కృతి జనస్పందన సందర్శనం...అన్ని అన్ని కోటి కోటి అయిన తేటి పల్లెలో, చిత్రాలై మీకోటి పోలాలని తనవనడి తపస్సుచేసి, పసి బొమ్మలై మనకు మిగిలాయి.

వడ్డాది పాపయ్య తొమ్మిదు స్వాదయాన్ని వ్యాప్తి నింపేందుకు అక్షరాలు సరిపోవు. ఆయన వ్యక్తిత్వ, కళాభిప్రాయాల్ని స్మరించుకున్నప్పుడు కలిగే భావ సంచలనాలను వ్యక్తపరిచేందుకు మాటలు చాలవు.

"నా చిత్రలేఖనం గురువు కూడా నా తండ్రే. ఆ దీపానికి వెలిగించిన దీపాన్ని నేను" అంటే సంతత అర్థ సాంప్రదాయసిద్ధమైన పితృలక్షణి (వికటమ్లు, స్వాతికి ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో (1985) అన్నారాయన.

1921లో పుట్టిన శ్రీ వడ్డాది పాపయ్య, ఆయిలో యేట పాసుమంతుని చిత్రంతో తన చిత్ర జీవిత సుందరకాండకు శ్రీకారం చుట్టారు.

రంగులేకాక, రాగాలు కూడా ఆయన ప్రపంచం లోపలగానే. రాగాల్ని రంగులుగా, రంగుల్ని రాగాలుగా మలచాలనే అతిశయావస్థనీడపాపాంతిమ ఆయన కలిమి.

"పంచ్చతమంటే పద్మమాలిని ఆపేక్ష"- అన్న పసి, ఆ జీవన్మాలో దుపది పాడుకున్న భారతీయ సంస్కృతిని అధ్యయనం చేసి ఎన్నో చిత్ర రూపాలను చిమకూర్చారు.

తనకి ప్రతీకగా ఓ గురువు పెట్టుకున్నారాయన- అది రెండు సున్నాంసర్వ ఒక గీత.

ఈ సంకేతానికి ఎంతో తాత్త్వికార్థం వుంది.

ఆ అర్థానికి ఆయనే గీత భాష్యం ఇచ్చారు. పల్లెలో (రంగులు) కాక, పల్లం (అర్థరాగ) లోతులూ తెలిసిన కవి కూడా ఆయన. ఎన్నో గీతాలూ, పద్యాలూ రాశారాయన.

"ఇలు సున్న ఆలు సున్న మధ్య నేనున్నా
పిలుపు గీతగా ఒకటిగా పిలుస్తున్నా"

• • •

"ఇలు రక్తపింగళం-ఆలు తమోపింగళం
సత్యమై సత్యమై నిత్యమై నేనున్నా

ఒకటిగ నేనున్నా
ఇది-భగవద్గీత పిలుపు గీత"

• • •

"గతం సున్న...భవిష్యం సున్న...వర్తమానమై నిలుచున్నా"

• • •

"సున్న- ఒకటి- సున్న;
సున్నల అర్థం తెలుసా?
రాజకీయం పెద్ద భాషా సున్న,
రాచరికం ఇరుకు కరుకు సున్న
సర్వసున్న మానవతను నిలిపివేస్తున్నా"

• • •

"తాను పెట్టిన ప్రతీకకు ఇలా గేయాలుగా వ్యాఖ్యా నించి వివరించారు.

ఆయన పంకేతానికి ఇన్ని అర్థాలున్నట్టే ఆయన లోపల నిండి భావాలు కాంతులున్నాయి. ఆ కాంతు లన్నీ, తనలోని వైశిష్ట ఉజ్జ్వలాభివ్యక్త జ్యోతి వెలువ రించే విలువైనదుయలే.

అటువంటి కళాజ్యోతి, పరంజ్యోతిలో విలీనం కావడం-ఆ కళాజ్యోతికి విద్యాగ సామాజ్యం అలిం చడమే కాదా- ఆయనను అరాధించే అభిమానులకు మాత్రం దుఃఖదాయకం.

ప్రత్యేకించి- స్వాతికి ఆయనతో వున్న ప్రగాఢ ఆత్మీయతానుబంధం మాటలతో చెప్పలేనిది. చెప్పాలన్న స్వాతి సంతకాలు పసి పిల్ల చిత్రాలతో పాల్గొన్నం పంతరించుకుని, పాతకుల్ని అలరించాయి.

గత ఆయిదు మాసాలుగా అస్వస్థులైవున్న శ్రీ వడ్డాది పాపయ్య గారు స్వగ్రామమైన కకింకోటలోని స్వగృహంలో 30.12.92 (బుధవారం)న తేదీన ఉదయం 8.30 గంటలకు కన్ను మూశారు. తొలి భార్య శ్రీమతి మాకరాజమ్మ ఇచ్చిన పోర్ట్రెట్ తాకి, ఆమెతో మాట్లాడుతూనే-ప్రాణం తీసారు. ఆయనకు ఇద్దరు భార్యలు, ఒక కుమార్తె, ముగ్గురు కుమారులు.

తన చరమదశకు ముందుగానే గ్రహించి, "చరమ చిత్రాన్ని గీసి, స్వాతికి పంపి, ఆ చిత్రం చివరి వ్యయంగా స్వాతిపై అభిమానాన్ని వ్యక్తం చేస్తూ రాసిన శ్రీ వడ్డాది పాపయ్య గారి విషణ్ణంక అస్వా యత, స్వాతి మరువలేనిది.

వారి సాన్నిహిత్యం లభించినందుకు ధన్యులం. వారి ప్రేమను పొందినందుకు చరితార్థులం.

మా చిత్రకారుడు, మనందరి చిత్రకారుడు వడ్డాది పాపయ్య గారికి అరువెళ్ళిన హృదయాలతో, అశ్రు పూర్ణ నయనాలతో, నివాళులర్పిస్తున్నాం.

Collection, editing & enhancement Digital works by B SomeswaraRao
A Somupadma Presentation

Edit by Somupadma

వపా చరమ చిత్రం

నేను చస్తే ఎలాగుంటుందో వ్రాయమని అంటే కవిత చెప్పమని అడిగాట్ట కాళిదాసుని భోజుడు. కాళిదాసుది అమోఘ వాక్కు. అంటేగే విరాకరించి రాజ్యం విడిచిపోగా- భోజుడు నవ్వాసిగా కాళిదాసు దగ్గిరకెళ్లి భోజుడు దివంగతు డయ్యాడని చెప్పాట్ట. కాళిదాసు దుఃఖావేశంతో విషాద శ్లోకం చెప్పేవరికి అమాంతంగా భోజుడు లేంకూలాట్ట.

ఇప్పుడలా కాదుగాని వపా అంతిమ చిత్రం వేసుకున్నాడు. వపా అనంతరం వెయ్యడం కోసం కాదు- ఉన్నప్పుడే. చిత్రణకి అమోఘశక్తి లేమీలేదుగాని అంతిమ చిత్రం యిలాగ ప్రచురింపబడాలని ఉంటున్నప్పుడే చూసుకోవాలని పిచ్చి కోరిక.

అందుకే స్వాతికి నమస్కారం. స్వాతి అంటే ఎవరు? స్వాతిని ప్రతివారం స్వంతం చేసుకుంటున్న తెలుగు ప్రజ. ఇంతకాలం నన్ను కూడా అభిమానించి జీవం పోస్తున్న ఆ తెలుగువారికి వపా అంతిమ చిత్రంతో వందనం చేస్తున్నాడు. స్వాతి అందించిన నవోయంతో పుట్టి పెరిగి చిత్రకళ సాధించిన శ్రీకాకుళంలో వపా గుర్తు ఉండాలి, అది స్వాతి నిలిపేదే అవ్వాలి. వపా స్మృతిగా ఉంటుందనుకుంటున్న చిన్న ఇంటి నిర్మాణం స్వాతి వానకు నందిన ముత్యపుచిప్ప అని కూడా పేరు పెట్టి కృతజ్ఞత మాటలేకపోయన్నాడు.

PDF Created by Somupadma

Collection, editing & enhancement Digital works by B SomeswaraRao
A Somupadma Presentation

About Artist Vaddadi Papayya and his rare interviews

A publication on Vapa By CP Brown academy written by Sunkara ChalapathiRao

ఓ గీతాచార్యుడి సువర్ణ శోభిత జీవనయానం

వడ్డాది పాపయ్య
(1921-92)
సుంకర చలపతిరావు
వెల: రూ.95 /-
సి.పి.బ్రౌన్ అకాడమి
53, నారాయణ పిల్లర్,
పంజగుట్ట,
హైదరాబాద్-82.

రేఖా చిత్రం అంటే బాపు. వర్ణ చిత్రం అంటే వపా (వడ్డాది పాపయ్య) అనేది ఓ ఎస్టాబ్లిష్డ్ పార్శ్వాలా. రండుమాట పిల్లల మాసపత్రిక, యువ మాస పత్రిక ముఖ్యంగా దీపావళి ప్రత్యేక సంచికలు వడ్డాది పాపయ్యగారి వర్ణ చిత్రాలతో ఓ తరం పాఠకులను అమితంగా పెంచి మనసు దోచుకున్నాయి. వపా కార్టూన్లు, రేఖాచిత్రాలు గీయడమే కాదు, కొన్ని కథలూ రాసారు. కానీ వర్ణ చిత్రం అనగానే అయనే గుర్తొస్తారు. అయన రంగుల చిత్రాలు ఒక అద్భుత ప్రపంచాన్ని పాఠకుల మదిలో ఆవిష్కరించేవి. నీటి రంగులతో పాలాడిక చిత్రాలను మేటిగా సంతరించిన కుంచె అయనది. సంప్రదాయం పాటిస్తూనే ఎప్పుడో ఓ ప్రయోగశీలతతో తనదైన ముద్ర ఆ బొమ్మలకు అమరించేవారు. ఒక స్వర్ణంద పద్మిని అనుసరించి అయన గీసిన బొమ్మలు, ఆ రంగుల కలయిక అందాలను అరదోస్తూంటాయి. కరుణశ్రీ పద్యంలా కమనీయంగా భాసిస్తూంటాయి.

తమాషాగా అయన చిత్రాల గురించి తెలిసినంతగా అయన గురించి చాలా మందికి తెలియదు. ఆ మహనీయ చిత్రకారుడిని గురించి సుంకర చలపతిరావు సి.పి.బ్రౌన్ అకాడమీవారి పుణ్యమా అని ఒక గ్రంథమే రాయడం తెలుగుజాతి రత్నాలు పరంపరలో అది వెలువడటం ఎంతో సంతోషాయత్మమైన విషయం.

తనమీద రాయడం అయనకి ఇష్టం వుండదట తన పనేదో తాను చేసుకోవడమే. అయన మీద మొదటి పరిచయ వ్యాసం సుంకర చలపతిరావు కొన్నేళ్ల క్రితం రాసి విశాలాంధ్రలో అచ్చయినా దానిని వపా కి ప్రతి పంపగా ఎందుకు బ్రాకారు అని మండిపడ్డారట. అయినా అయన షష్టిపూర్తికి రెండు వ్యాసాలు రాసిన చలపతిరావే ఇప్పుడు అయన మరణానంతరమైనా సాహసించి ఈ పుస్తకం రాసారనాలి. నిజానికి ఈ విషయాలు తెలియకపోతే ఒక ప్రసిద్ధ చిత్రకారుడిని గురించిన అనేక ఆసక్తికర అంశాలు అజ్ఞాతంగానే వుండిపోయేవి.

విశాఖ జిల్లా అనకాపల్లి దగ్గర బాణంలో లోగడ నదీ తీరంలో వేణుగోపాల స్వామి ఆలయానికి దగ్గరలో ఊరి చివర రెండంతస్తుల మేడ అయన ఇల్లు. దానిని దర్శించుకునే అవకాశం దక్కినవారు ఈ పుస్తక కరయిత వంటి ఏ కొద్దిమంది మాత్రమేనని చెప్పవచ్చు. 1921 సెప్టెంబర్ 10 వడ్డాది పాపయ్య జనన. 1926లో అంటే తన అయిదవ ఏట మొట్టమొదటి వేసిన బొమ్మ హనుమంతుడిది. 1938కాలికి అయనను అర్థిస్తూగా గుర్తింపు వచ్చింది. రవివర్మ, రామోజ చిత్రాలతో బాటు తండ్రి రామమూర్తి కూడా చిత్రకళలో పాపయ్యకి స్ఫూర్తియే. కాశీనాథుని నాగేశ్వరరావు ప్రోత్సాహం ఆ తరువాత చక్రపాణి ఆదరణ అయనను చిత్రకారుడిగా సుప్రతిష్ఠితుడిని చేసాయి. చిత్రకారునిగా ఎంత గొప్పవారో వ్యక్తిగా అంత నిరాడంబరంగా, ప్రచారార్భాటాలకు దూరంగా వుండి ఇంట్లో కూడా ముభావంగా తన పని తానుగా మిగతా ఎవ్వరూ పట్టనట్టు మెలిగేవారట. వపా తండ్రి శ్రీకాకుళం స్థానిక పాఠశాలలో డ్రాయింగ్ డ్రిల్ మాస్టరుగా పనిచేసారట.

రేరాణి, మంజూష, ఆలిపారిక, నవ్వులు పువ్వులు, భారతి, ఆంధ్రపత్రిక, ఆంధ్రజ్యోతి పత్రికలో సమకాలీన భావ చిత్రాల్ని వడ్డాది పాపయ్య తరుచు గీస్తూండేవారన్న సుంకరవారు 'ఆనంద వాణి' పత్రికను ఎందుకో ఉదాహరించినట్టు లేరు. వపా కార్టూన్లు 1949, 50లలో ఆనందవాణిలో ఎన్నో వచ్చాయి. ధనికొండ హనుమంతరావువడ్డాది పాపయ్యని చక్రపాణికి పరిచయం చేసాక యువ, రండుమాసలకు వపా కేరాఫ్ అడ్రస్ అయ్యారు. కానీ అయన బాణంలోని తన ఇంటినుండే మేడమీద యంలో అయన బొమ్మలు భద్రపరచబడేవి గానీ యువకు గీసిన చిత్రాల ఒరిజినల్స్ అయనకే ఇచ్చేసేవారట. తన డ్రాయింగ్ రూమ్‌ని అర్థగ్యాలరీగా మార్చాలన్న అయన అభిలాష నెరవేరనే లేదట. పికాసో ఆధునికత వపా అందిపుచ్చుకున్నా దానికి తనదైన శైలిని అద్దారు.

"ఏ కళ అయినా అర్థవంతంగా వుండేనే ప్రయోజనం. అసలు కళల్ని దాంబికానికో, గారడీలు ప్రదర్శించడానికో ఉపయోగిస్తే అది తాత్కాలికం. నిష్ప్రయోజనం. చిత్ర రచన ఇంచుమించు కవిత్వ రచనతో సమంగా పయనించడానికే నేను ప్రయత్నించానని"అన్నారట వడ్డాది పాపయ్య. కవిత్వంలో జంధ్యాల పాపయ్య లాగా వర్ణ చిత్రంలో వడ్డాది పాపయ్య ఒక అద్భుత లలిత సంప్రదాయ పద్ధతిని వ్యవస్థీకృతం చేశారనన తప్పదు. తన బొమ్మలకు పురుగులు పట్టకుండా వడకట్టిన రిక్షుడి గంజిని స్ప్రేతో బొమ్మపై ఉడేవారని దాని వల్ల రంగులు కరిగిపోకుండా, పట్టి వుంచి మెరుపునను, సొబగును ఇచ్చేవి అని గ్రహించినప్పుడు ఆశ్చర్యపు కల్గుతుంది.

బొంబాయికి చెందిన దీనానాథ్ దలాల్ హిందీ, గుజరాతీ పత్రికల ప్రత్యేక సంచికలకు బొమ్మలు సంతరించిన తరహాలోనే వడ్డాది పాపయ్య చిత్రాలూ వుంటూ కొంచెం దగ్గర పోలికలు కనిపిస్తాయంటారు గ్రంథ రచయిత. తనమాటను మొండివాడు, గర్విష్ఠి, కూపస్థమండూకం అన్నా అనవచ్చు అని వడ్డాది పాపయ్య పేర్కొన్నారట ఓ వపా స్వదస్తూరితో చూడగలం) "నా మట్టుకు చెప్పాలంటే- మనుగడకోసం సాంప్రదాయికంగానే బొమ్మలు వేస్తున్నా (ఈ రేఖలో ఆధునిక చిత్రకళకు పైసా సంపాదించే యోగం లేదు కాబట్టి) అత్యంత ఆధునిక చిత్రకళ పట్ల పరిపూర్ణమైన అభిమానమూ, ఆసక్తి కలవాణ్ణే! నమ్మండి మానండి! రోజులు గడవడానికి యిబ్బంది లేని ఆర్థిక స్థోమత నిలవలు ఉంటే నేను చిత్రరచన జీవనోపాధిగా పెట్టుకోకుండా ఒకటో రకం ఆధునిక చిత్రకారుడిగా ఉండేవాడిని" అంటారు వడ్డాది పాపయ్య. ఒక చిత్రకారుడి గురించి వడ్డాది పాపయ్య రాసిన కథ 'ఆషాఢ రమణీయం' ఈ గ్రంథంలో చేర్చడం తగా బాగుంది. ఆ కథకు వేసిన బొమ్మలో 'వపా' అనిగాక ఆషాఢ అని అయన సంతకం చేయడం చూస్తాం. పాఠక పైగా వడ్డాది పాపయ్య వర్ణచిత్రాలను ఈ పుస్తకంలో ముద్రించినందుకు యిన, ఆ నిధిని అందుకని భద్రపరచుకునేందుకయినా కొని దాచుకోవాల్సిన కానియాదదగిన పుస్తకం ఇది. 'నా గురించి పూర్తిగా ఎవ్వరికీ తెలియదు. ఎవ్వరూ వ్రాయలేరు కూడా" అన్న వడ్డాది పాపయ్య మాటను పరిశీలిస్తూ 1992 డిసెంబర్ 30న అస్తమించిన ఆ మహాచిత్రకారుడి జీవనలీల స్మృతికి రణాంకంగా ఈ గ్రంథం వెలయించిన రచయితకు, ముద్రించిన సి.పి.బ్రౌన్ అకాడమీవారూ బహుధా అభినందనీయులు.

- సుధామ

Collection, editing & enhancement Digital works by B SomeswaraRao
A Somupadma Presentation

Vaddadi Papayya artsit

Chandamama covers
Complete collection

1960 Nov - Oct 1992

A compilation work of

Somupadma